18 వ వసంతంలోకి ...
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 19 ఫిబ్రవరి 2025 పేజీలు : 8

## రు.100 కోట్లతో
# అండర్ పాసెస్ బ్రిడ్జ్‌లు

▶▶ ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రణాళిక ▶▶ ఏడాది చివరిలోపు చటాన్‌పల్లి ఆర్ఓబి పనులు ▶▶ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18): జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకోసం రు. 100 కోట్లతో అండర్ పాసెస్ బ్రిడ్జ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. మిగతా 2లో

# 420 హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్

▶▶ ఫోర్త్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం ▶▶ అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి ▶▶ స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించండి ▶▶ అరచేతిలో స్వర్గం చూపిస్తూ ప్రజలను నట్టేట ముంచుతున్న రేవంత్ సర్కార్ ▶▶ రైతుదీక్ష సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18 ): 420 దొంగ హామిలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. మంగళవారం ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు. దీక్షలో పాల్గొనేందుకు విచ్చేసిన కేటీఆర్ కు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ,పార్టీ నాయకులు, ప్రజలు, రైతులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రజలకు అభివాదం చేస్తూ రైతు దీక్ష శిబిరానికి చేరుకున్నారు అనంతరం దీక్షలో ఆయన మాట్లాడుతూ ఫోర్త్ సిటీ పేరుతో సీఎం కుటుంబం రియల్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. అరచేతిలో స్వర్గం చూపిస్తూ ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం నట్టేట ముంచిందని పేర్కొన్నారు. మిగతా 2లో



## వచ్చే 3 నెలలలో నిరంతర
# త్రాగునీటిని అందించాలి

▶▶ రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలి ▶▶ వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది ▶▶ వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి , నిర్మాణ రంగానికి , విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండరాదు ▶▶ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి




వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18): రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 3లో



# కొత్త తరహా మోసం...

▶▶ మాడిగేజ్ పేరుతో మాయ చేశారు ▶▶ సేల్ డీడ్‌తో అర ఎకరం రిజిస్ట్రేషన్ చేసుకుని ఎగేసిన మాయగాళ్లు ▶▶ తవ్వే కొద్ది బయటకొస్తున్న భూ, బాధితులు విచిత్ర సంఘటనలు ▶▶ మోసపోయిన మాకు న్యాయం చేసి ఆదుకోవాలని బాధితుల వేడుకోలు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18):కుల్కచర్ల మండలంలో భూ,మయ్యగాళ్ల పేట్రేగిపోతున్నారు, అవసరం నిమిత్తం అప్పు కోసం ఆశ్రయిస్తే జమనాతుగా భూమి మాడిగే చేసుకుంటామని, ఏకంగా సేల్ డీడ్ చేసుకొని రైతులకు ఎగనామం పెట్టారు, ఇలాంటి మోసపూరిత ఘటనలు మొన్న మండల పరిధిలోని అంతారం గ్రామంలో చేసుకుంది. ఈ ఘటన మరువకముందే మరో సంఘటన మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన మాస గళ్ళ చంద్రయ్య తండ్రి ఎల్లయ్య, గ్రామంలో తన పేరున సర్వేనెంబర్ 440,450, లలో ఒక ఎకరం పట్టా భూమి ఉంది. మిగతా 2లో

# వైద్యం వికటించి మృత్యు ఒడిలోకి చేరిన మహిళ

- పీఎంఆర్ ఆసుపత్రి వద్ద శవంతో ఆందోళన చేసిన కుటుంబీకులు
- మహిళా ప్రాణం ఖరీదు రూ.20లక్షలు కట్టిన యాజమాన్యం
- పెద్దాసుపత్రికి కుటుంబీకులే రిఫర్ చేశారు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 18): కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునేందుకు వచ్చిన మహిళకు పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యంగా వైద్యం చేయడంతో మహిళా మృత్యు ఒడిలోకి చేరింది. వైద్యుల ఆలసత్వంతో ముక్కపచ్చలారని చిన్నారులకు తల్లి దూరం అయ్యింది. ఆరోగ్యంతో ఆసుపత్రికి వచ్చిన మహిళా శవంగా రావడంతో కుటుంబ సభ్యులు, బంధువులు రోధనలు పలువురిని కంటతడి పెట్టించింది. తల్లి చనిపోయిందని తెలియక అమ్మను లేపాండి అంటూ చిన్నారులు ఏడవడం అందరిని కలచివేసింది. తమకు కుటుంబానికి జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలని బంధువులు, గ్రామస్తులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. తమ తప్పేమిలేదని పద్ధతి ప్రకారమే చికిత్స చేశాం ఏదైన ఉంటే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకోమని యాజమాన్యం చెప్పడంతో కుటుంబీకులు, బంధువులు ఆందోళనకు దిగారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పూడూరు మండలం అంగడిచిట్టెంపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలంతో చేవెళ్ల మండలం గుండాల గ్రామానికి చెందిన మమత(25) 5ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి సంతానం 3ఏళ్ల పాప, 14నెలల బాబు ఉన్నారు. గత బుధవారం మమత కుటుంబ నియంత్రణ(కు.ని) చేసుకునేందుకు పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రికి రాగా వైద్యులు ఆపరేషన్ చేశారు. నాలుగు రోజుల పాటు ఆసుపత్రిలో మమతకు చికిత్స అందించారు. బీపీ కంట్రోల్ కావడం లేదు కింద పడిపోతుందని ఉస్మానియా ఆసుపత్రికి వైద్యులు రిఫర్ చేశారు. ఆదివారం నగరంలోని ప్రీమియర్ ఆసుపత్రికి సదరు మహిళను చికిత్స నిమిత్తం బంధువులు తరలించారు. శరీరంలో ఇన్ఫెక్షన్ ఎక్కువైంది బ్రతుకుతుందని హామీ ఇవ్వాలేము.... మా ప్రయత్నం మేము చేస్తామని అక్కడి వైద్యులు తెలిపారు. రెండు రోజుల చికిత్స తర్వాత ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. గుండెపోటు రాగా సీపీఆర్ చేసిన ఫలితం లేకపోయింది. ఇన్ఫెక్షన్ ఎక్కువై మమత సోమవారం రాత్రి మృతి చెందింది. అక్కడ వైద్యం కోసం రూ. 4లక్షల వరకు ఖర్చు అయ్యింది.



**మహిళా ప్రాణం ఖరీదు రూ. 20లక్షలు కట్టిన యాజమాన్యం**

వైద్యుల నిర్లక్ష్యంతోనే మమత చనిపోయిందని పట్నం మహేందర్‌రెడ్డి వైద్య కళాశాల ముందు మహిళా శవంతో గుండాల, అంగడిచిట్టెంపల్లి గ్రామస్తులు, బందువులు మంగళవారం ఉదయం ధర్నాకు దిగారు. ఆసుపత్రిలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా గేట్‌కు తాళం వేసి అడ్డుకున్నారు. దాదాపు 2గంటల పాటు ధర్నా చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసుకోమని యాజమాన్యం సలహా ఇచ్చింది. మీడియా, ప్రజలు గుమ్మిగూడి ఆందోళన చేయడంతో యాజమాన్యం దిగివచ్చింది. నగరంలో ఖర్చు అయిన రూ. 4లక్షలు కలిపి రూ. 20లక్షలు బాధితురాలి కుటుంబానికి నష్టపరిహారం ఇస్తామని పేర్కొన్నారు. దీంతో బాధితులు ధర్నా విరమించారు. గతంలో కూడా పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రిలో వైద్యం వికటించి బాలుడు మృతి చెందాడని పలువురు చర్చించుకున్నారు.

**పెద్దాసుపత్రికి కుటుంబీకులే రిఫర్ చేశారు....**

తమ వైద్య కళాశాలలో ప్రతి నిత్యం అనేక ఆపరేషన్లు జరుగుతుంటాయి. బుధవారం మమతకు ట్యూబెక్టమి శాస్త్ర చికిత్స జరిగింది. మూడు రోజులు ఆరోగ్యం నిలకడగానే ఉంది. 4వ రోజు శనివారం రాత్రి జ్వరం వచ్చి బీపీ తగ్గడం మొదలైంది. యాంటిబయోటిక్స్ ఇచ్చాం. జ్వరం తగ్గినట్టేతగ్గి ఆదివారం జ్వరం మళ్లి తీవ్రమై బీపీ 70కి పడిపోయింది. అవసరమైతే వెంటిలేటర్ సహాయంతో చికిత్స చేస్తామని చెప్పాం. కానీ కుటుంబీకులు గొడవపడి పెద్దాసుపత్రికి రిఫర్ చేయించుకున్నారు. ఇందులో వైద్యాకళాశాల, వైద్యుల నిర్లక్ష్యం ఏమిలేదు. ఇతర జబ్బులు, గుండెలో ఏదైన సమస్య, నగరంలోని ప్రీమియర్ ఆసుపత్రిలో సరైన చికిత్స అంది ఉండకపోవచ్చని ఆసుపత్రి సూపరిండెంట్ రామకృష్ణ వెల్లడించారు.

# 420 హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్



**మొదటిపేజీ తరువాయి...** స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు వెల్దండ మండలంలో 500 ఎకరాల భూమి ఉన్న రేవంత్ కుటుంబం, ఆయన సోదరులు 1000 ఎకరాలను కొల్లగొట్టారని, అత్తగారి ఊరైన మాడుగుల మండలంలో 1000 – 1200 ఎకరాల భూమి జమ చేసి వాటికోసం పెద్ద రోడ్లు వేసే ఆలోచన తప్ప ప్రజల గురించి ఆలోచన చేయడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో 430 మంది రైతులు, ఆశ్రమ పాఠశాలలో 56 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ నమ్మితే హామీలు అమలు చేయకపోగా స్కూటీలు ఇస్తానని లూటీ చేస్తున్నారని, ప్రభుత్వాన్ని నమ్మితే మహిళల మెడలో లోని పుస్తెల తాళ్లు సైతం లాక్కెళ్తారని ఆరోపించారు. రైతు రుణం కట్టలేదని మొన్న ఇంటికి తాళం వేయగా, నిన్న స్టార్టర్లు తీసు కెళ్లిన గణత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ఆడపిల్లల పెళ్లిళ్లకు తులం బంగారం, మహిళలకు నెలకు 2500, రైతు కూలీలకు భరోసా, పెళ్లి కాని ఆడపడుచులకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చారని అవి అమలు అయ్యాయా అని ఆయన దీక్షకు వచ్చిన వారిని ప్రశ్నించారు. పర్యటన పేరుతో 35 సార్లు ఢిల్లీ వెళ్లిన ఆయన రాష్ట్రానికి రూపాయి తీసుకురాలేదని విమర్శించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జిల్లాను సస్యశ్యామల చేసి వలసల జిల్లాకు కూలీలను వరుసగా తీసుకువచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కింది అన్నారు. పాలమూరు రంగారెడ్డి పథకాన్ని బిఆర్ఎస్ 90% పూర్తిచేస్తే 10% పూర్తి చేయలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆయన పేర్కొన్నారు. రైతులు దరఖాస్తు చేసుకోకుండా గత ప్రభుత్వం 75 లక్షల మందికి 73 వేల కోట్ల రూపాయలు రైతు బంధు వేసినట్లు ఆయన వివరించారు. కుల గణన పేరుతో బీసీలను, రైతులను, కూలీలను, మహిళలను, ఆటో డ్రైవర్లు, చేనేత, కార్మికులు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన నిజాయితీ గల మోసగాడు సీఎం అని ఆయన చెప్పారు.



స్థానిక ఎన్నికలలో ఓట్ల కోసం కాంగ్రెస్ నాయకులు వరుసలు కలిపి ఇందిరమ్మ పథకం పేరుతో మాయ మాటలు చెప్పి మోసం చేస్తారని వారిని నమ్మి మరోసారి మోసపోతే గోస తప్పదని ఆయన చెప్పారు. ఓట్ల కోసం వచ్చిన వారిని ఇచ్చిన హామీలపై నిలదీయండని కేటీఆర్ పిలుపునిచ్చారు. దీక్షలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ లు సురభి వానిదేవి, నవీన్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజ్, అంజయ్య యాదవ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రజనీ సాయిచంద్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నాయకులు ఎద్మ సత్యం, ఆమనగల్లు పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఖలీల్, లక్ష్మి నరసింహ రెడ్డి, లచ్చి రామ్ నాయక్, అర్జున్ రావు, జ్యోతయ్య, సతీష్, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని అధికారులను కోరిన కాంగ్రెస్ నాయకులు ప్రదీప్ కుమార్



గండిపేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)వట్టినాగులపల్లిలో విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్ అన్నారు. ఈ మేరకు సమస్యను వివరిస్తూ ఆయన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలసి ఇబ్రహీం బాగ్ డిఈ, ఏడీఈలకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మైలారం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుంచి స్థానికంగా విద్యుత్ మీటర్లు మంజూరు చేయడం లేదని అన్నారు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అధికారులు చొరవ చూపి విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో మేలు చేసిన వారవుతారని వివరించారు. ఈ మేరకు స్పందించిన అధికారులు సాధ్యమైనంత త్వరగా విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమ్ కుమార్, బి రాము, డి వినోద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రు.100 కోట్లతో అండర్ పాసెస్ బ్రిడ్జులు

**మొదటిపేజీ తరువాయి...** మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. షాద్‌నగర్ నియోజకవర్గంగుండా ఉన్న జాతీయ రహహదారిపై ఎక్కువగా రోడ్డు దాటుతుండగా ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో కొత్తూరు నుండి జాతీయ రహదారి దాటుతూ జేపి దర్గా వెల్లే మార్గంతో పాటుగా నందిగామ నుండి మేకగూడ వెల్లే సర్కిల్, షాద్‌నగర్‌లోని బైపాస్ వద్ద దూసకల్ వెల్లే మార్గంలోని చటాన్‌పల్లి సర్కిల్‌తో పాటుగా కేశంపేట వెల్లే మార్గంలో ఉన్న సర్కిల్, బూర్గుల సర్కిల్ వద్ద ప్రమాదాల నివారణ కోసం కిలోమీటర్‌న్నర పొడవుతో కూడిన అండర్ పాసెస్ బ్రిడ్జులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం కొత్తూరు – పెంజర్ల జంక్షన్ వద్ద బైపాస్‌లో జరిగిన ప్రమాదాలపై నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా పిడిని కలిసి సమస్యను వివరించడంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెల్లినట్లు తెలిపారు. ఇప్పటికే ఈ బ్రిడ్జుల ఏర్పాటు కోసం టెండర్‌లు పిలవటం కూడా జరిగిపోయిందని, ఏప్రిల్ మొదటి వారంలో పనులు ప్రారంభవుతాయని అన్నారు. అదేవిదంగా జాతీయ రహదారి విస్తరణలో బాగంగా ఆరు లేన్ల పనులు మొదటి దశలో కొత్తూరు వరకు పూర్తయ్యాయని, రెండవ దశలో కొత్తూరు నుండి కర్నూల్ వరకు ప్రారంభమవుతాయని ఆ సమయంలో రహదారిపై అవసరమైన చోట అండర్ పాసెస్ బ్రిడ్జులను ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిదంగా ప్రజల అభిప్రాయం మేరకు చటాన్‌పల్లి ఆర్‌వోబిని ఒక రహదారి వైపే కాకుండా వై ఆకారంలో పూర్తి చేయడానికి నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం 97 కోట్ల నిదులను అందించిందని, ప్లాన్ మారుస్తే అదనంగా అయ్యే 84 కోట్ల రూపాయల ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తయినట్లు ముఖ్యమంత్రి దగ్గర ఈ ఫైలు సంతకం కోసం ఉందని ఈ ఏడాది చివరిలోపు పనులు పూర్తయ్యేలా చూస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కొత్తూరు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్త తరహా మోసం...

**మొదటిపేజీ తరువాయి...** తన అవసరం కోసం రెండున్నర లక్షలు అప్పు కావాలని కోరగా అదే గ్రామానికి చెందిన బసయ్య అనే వ్యక్తి భూమి మాడిగేజ్ చేస్తే అప్పు దొరుకుతుందని సలహా ఇవ్వడంతో, రంగారెడ్డి జిల్లా, గాలి గూడెం గ్రామానికి చెందిన నరేష్, పద్మారం గ్రామానికి చెందిన గణేష్ దగ్గరకు వెళ్లడం జరిగింది. వీరు ముగ్గురు కలిసి షాద్నగర్ పట్టణానికి చెందిన వడ్డీ వ్యాపారి మల్లేష్ దగ్గర ఆశ్రయించి మాడిగేజ్ పేరుతో సేల్ డీడ్ చేయించి ఐదు లక్షల తీసుకున్నారు. అనంతరం కుల్కచర్ల మండలం పాంబండ సమీపానికి వచ్చిన తర్వాత నీకు కావలసిన రెండున్నర లక్షలు తీసుకుని, అందులోంచి మేము కూడా లోన్ తీసుకున్న రెండున్నర లక్షలు మాకు ఇవ్వాలని, మరియు ముందుగానే మిత్తి రూపేనా మరో 47 వేల రూపాయలు అందంగా తీసుకొని, రెండు లక్షల ఏడు వేల రూపాయలు చంద్రయ్యకు ఇవ్వడం జరిగింది. అనంతరం సంవత్సర కాలం నుండి వడ్డీతో కలిపి షాద్నగర్ మల్లేష్ కు రుణం ఎత్తుతున్న క్రమంలో అసలు విషయం బయటపడింది. మీరు తీసుకున్నది అప్పు మొత్తం ఐదు లక్షల రూపాయలు తీసుకున్నారని, మీరు తీసుకున్న అప్పు కిందకు అరయకరం భూమి నాకు సేల్ డీడ్ ద్వారా భూమి విక్రయించారని అనడంతో రైతు కంగుతున్నాడు, దాంతో విషయం తెలిసిన చంద్రయ్య గ్రామంలో అప్పు ఇప్పించేందుకు సలహా చెప్పిన బసయ్యను కోరగా నాకు ఏమి తెలియదని మీకు సలహా మాత్రమే ఇచ్చానని చేతులు ఎత్తేయడంతో సంబంధిత రైతు లబోదిబోమన్నాడు. డబ్బులు ఇప్పించిన ఇరువురు, నరేష్ గణేష్ లు అడ్రస్ లేకుండా పోయారని ఫోన్లు లిఫ్ట్ చేయడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. జరిగిన సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని రైతు చంద్రయ్య ఉన్నాడు. అప్పు కోసం మోసపోయామని, మాభూమి మాకు ఇప్పించి మాకు న్యాయం తీసి తమను ఆదుకోవాలని రైతు చంద్రయ్య కోరుతున్నాడు.

# వచ్చే 3 నెలలలో నిరంతర త్రాగునీటిని అందించాలి

*మొదటిపేజీ తరువాయి...* ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... వచ్చే వేసవికాలంలో రానున్న మూడు నెలలలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీ టికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేం దుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుదీర్ , తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో ట్రిని కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి. సివిల్ సప్లయ్ మోహన్ బాబు, ఎస్ ఇ ఎలక్ట్రిసిటీ లీలావతి, మిషన్ బగీరథ చాల్మా రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట బ్రహ్మోత్సవాల్లో తగ్గేదేలేదు

**● కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్లు ● భక్తులకు మరింత సౌకర్యం - భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు ● ఆలయ దర్శనానికి ప్రత్యేక ఆన్లైన్ వెబ్‌సైట్ ప్రారంభించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**



కీసర,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,18):మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 24 నుంచి మార్చి 1 వరకు వైభవంగా నిర్వహించనున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే కారణంగా ప్రత్యేక ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, త్రాగునీటి సరఫరా, వైద్య సేవలు, శానిటేషన్, బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

ఈ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆలయ కార్యాలయంలో సమన్వయ సమావేశం జరిగింది. ఇందులో ఆలయ ఛైర్మన్ నారాయణ శర్మ, ఈఓ సుధాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే నేపథ్యంలో సురక్షితమైన దర్శనం, గదుల కేటాయింపు, ఉచిత భోజనం, ప్రాంగణ శుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

**భక్తుల సౌకర్యం కోసం విస్తృత ఏర్పాట్లు**

-క్యూలైన్లు పెంచి, భక్తులకు వేగంగా స్వామివారి దర్శనం కల్పించేందుకు సిబ్బందిని పెంచాలని ఆదేశించారు.-వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక వాహనాలు, ఆటోలు అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు.- ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించి, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు సులభంగా రాకపోకలు జరుపుకునేలా ఏర్పాట్లు చేయనున్నారు.-త్రాగునీటి బండలు, ఫిల్టర్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి, భక్తులకు ఎండల వల్ల అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.-అత్యవసర వైద్య సేవలు, మెడికల్ క్యాంప్‌లు, మందుల నిల్వలు, అత్యవసర అంబులెన్స్ సదుపాయం అందుబాటులో ఉంచాలని సూచించారు.-ఆలయ పరిసరాల్లో శానిటేషన్ మెరుగుపరిచేందుకు ప్రత్యేక బృందాలను నియమించి, అతిధేయతను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ:**

-పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, భక్తుల రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని మోహరించాలని నిర్ణయించారు.-పార్కింగ్ సమస్య లేకుండా ప్రత్యేక స్థలాలు ఏర్పాటు, ట్రాఫిక్ అదుపు కోసం ట్రాఫిక్ పోలీసులను నియమించనున్నారు.-అగ్నిమాపక సిబ్బంది, ఫైరింజన్ సేవలు అందుబాటులో ఉంచాలని, ఆలయ పరిసరాల్లో అగ్నిప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.-కీసర చెరువు వద్ద గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు.-వచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాలను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసి ప్రత్యక్ష మానిటరింగ్ చేయాలని సూచించారు.

**ఆహార పదార్థాలు, పూజ సామాగ్రి ధరల నియంత్రణ:**

-పూజ సామాగ్రి, ప్రసాదాలు, ఇతర వస్తువుల ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా కట్టడి చేయాలని సూచించారు.-అధిక ధరలకు విక్రయించకుండా ప్రత్యేకంగా అధికారులు తనిఖీలు చేపట్టాలని, లైసెన్స్ లేని విక్రయదారులను నిరోధించాలని నిర్ణయించారు.-అడుగు పెట్టిన ప్రతి భక్తుడికి తక్కువ ఖర్చుతో అన్నదానం సదుపాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

**ఆలయ దర్శనానికి ప్రత్యేక ఆన్లైన్ వెబ్‌సైట్ ప్రారంభం**

భక్తుల సౌకర్యార్థం ఆలయ దర్శనం కోసం ప్రత్యేకంగా ఆన్లైన్ వెబ్‌సైట్ ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. భక్తులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని స్పెషల్ దర్శనం, అర్చన సేవలకు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు.

**అధికారుల సమన్వయం, విజయవంతం చేయాలనే లక్ష్యం**

ఈ సమావేశంలో ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, పోలీసు,విద్య, వైద్య, ట్రాఫిక్, సమాచార, మత్స్య, ఫైర్, పంచాయతీరాజ్ ,ఆబ్కారీ,స్పోర్ట్స్,విద్యుత్తు,ట్రాన్స్ పోర్ట్, రోడ్లు భవనాల, మున్సిపల్, తదితర శాఖల సంబందిత అధికారులు పాల్గొన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పష్టం చేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే కారణంగా ప్రతి శాఖ సమన్వయం తో అత్యుత్తమ సేవలను అందించేందుకు కృషి చేయాలని సమావేశంలో పేర్కొన్నారు. కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగేలా అన్ని విభాగాలు సమష్టిగా పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# అన్నప్రసాదం అందరి కోసం కీసరగుట్టలో ఆర్యవైశ్య నిత్యన్నదాన సత్రం

## పోస్టర్ అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరణ



కీసర,మేజర్ న్యూస్:మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసి ప్రతి భక్తుడికి అన్నప్రసాదం అందించాలనే సంకల్పంతో కీసరగుట్ట ఆర్యవైశ్య నిత్యాన్నదాన అన్నదాన సత్రం కొనసాగుతుందని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షులు బెలిదె రమేష్ గుప్త, ఆర్యవైశ్య బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ చైర్మన్ రాయిల శ్రావణ్ గుప్తలు పేర్కొన్నారు. మంగళవారం కీసరగుట్ట బ్రహ్మోత్సవాల రివ్యూ మీటింగ్ ల్ భాగంగా ఆర్యవైశ్య నిత్యాన్నదాన పోస్టర్ ఆవిష్కరణ మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర అర్ఢివో వెంకట ఉపేందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ సారథ్యంలో జరిగింది. ఈ నెల 24వ తేదీ నుండి వచ్చే నెల 1వ తేదీ వరకు కీసర గుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని లక్షల్లో విచ్చేసె భక్తులు, అధికార యంత్రాంగ దృష్ట్యా ఆర్యవైశ్య సత్రం ఆధ్వర్యంలో వారం రోజుల వారికి అన్నప్రసాదం అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కుషాయిగూడ ఏసీపీ టి.మహేష్, ఆలయ ఈ ఓ సుధాకర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభల కోశాధికారి బచ్చు నాగేష్ గుప్త, ద వ మ్మా ం ు ు గ ా డ మున్సిపల్ చైర్మన్ నాగమణి, ఆర్యవైశ్య నాయకులు సాయి నాథ్ గుప్త, రాజు గుప్త, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గొట్టిముక్లలో నేడు అన్నదాన కార్యక్రమం

**● బీజేపీ అసెంబ్లీ ఇంచార్జీ పెద్దింటి నవీన్ కుమార్**



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18):ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వికారాబాద్ మండల పరిధిలో ని గొట్టిముక్కల గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, శివాజీ జయంతి వేడుకల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బీజేపీ అసెంబ్లీ ఇంచార్జీ పెద్దింటి నవీన్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో గొట్టిముక్క ల గ్రామంలో శివాజీ విగ్రహానికి తన వంతుగా సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని గ్రామస్తులకు తెలియజేశారు. గొట్టిముక్కల గ్రామంలో ఏలాంటి కార్యక్రమా లు జరిగిన తను చేదోడువాదోడుగా ఉంటామని అన్నారు.

## డీఎంహెచ్ఓ కార్యాలయంలో

# వైద్య ఆరోగ్య సమీక్ష

**● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి సీ. ఉమా గౌరి సూచనలు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి డీఎంహెచ్ఓ కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కీసర, మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారులు, జిల్లా ఆరోగ్య కార్యక్రమ అధికారులు, అలాగే మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో పనిచేస్తున్న డిప్యూటీ సివిల్ సర్జన్లు పాల్గొన్నారు. సమీక్షలో ప్రభుత్వ ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై డాక్టర్ ఉమా గౌరి అధికారులకు అవసరమైన సూచనలు అందించారు.

# బాధితులకు ఆర్థిక సహాయం అందజేత



బాధితులకు సహాయం చేస్తున్న సునంద బుగ్గన యాదవ్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం ప్రమాదవశాత్తు కుమ్మరి ముత్యాలయ్య ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోవడంతో విషయం తెలుసుకొని గ్రామ మాజీ సర్పంచి సునంద బుగ్గన్న యాదవ్ , వారి కుటుంబానికి 25 కిలో బియ్యము నిత్యవసర వస్తువులు మరియు రూ.5వెలు రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో ఏ సమస్య వచ్చినా తాను ముందుండి ఆదుకుంటానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అంజయ్య గౌడ్, బిఆర్ఎస్ యువ నాయకులు తరుణ్ యాదవ్, మహిళా సంఘం వివో లలిత, చంద్రశేఖర్, బోయిన శ్రీనివాస్, కుమ్మరి నర్సింలు, జంగయ్య, మరియు గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

బుధవారం
19 ఫిబ్రవరి 2025

# కందుకూరులో కేటీఆర్‌కు గులాబిపూలతో ఘన స్వాగతం



కందుకూరు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 18): బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గం ఆమనుగల్లులో మంగళవారం తలపెట్టిన రైతు మహాధర్నాకు బయలుదేరిన మాజీ మంత్రి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ కే.తారకరామారావు, మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిలకు కందుకూరులో గజమాల,గులాబి పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జయేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు లక్ష్మీనర్సింహరెడ్డి, అంజయ్యగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ ఆనంద్, కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, మాజీ సర్పంచ్‌లు రామకృష్ణారెడ్డి, గోవర్ధన్, శ్రీనివాస్,బాబు, గోవర్ధన్



నాయక్, మాజీ ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, ఇందిరదేవేందర్,సురేష్‌లు ఘనస్వాగతం పలికారు.కందుకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి ఆమనుగల్లు బయలుదేరారు. కార్యక్రమంలో సదానంద్ గౌడ్, మేఘనాథ్‌రెడ్డి, శేఖర్‌గుప్త, బి.రవిందర్, శ్రీహరి, పారిజాతం, ప్రకాష్‌రెడ్డి, దేవిలాల్, బర్కం వెంకటేష్, సరికొండ వెంకటేష్ గౌడ్, సామయ్య, కొండల్‌రెడ్డి, దామోదర్ గౌడ్, తాళ్ల కార్తిక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, జి.రామకృష్ణ, నవీన్, ఉదయ్, శ్రీనివాస్ గౌడ్,రాకేష్ రెడ్డి, రాజు గౌడ్,మోహన్, మహిపాల్‌రెడ్డి,నర్సింహ,నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

★శ్రీశైలం జాతీయ రహదారి దెబ్బడగూడ గేట్ సమీపంలో కేటీఆర్ సబితారెడ్డిలు బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. వారికి మాజీ సర్పంచ్ జంగయ్య శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నర్సింహ, అరుణ్,శ్రీనివాస్, విఠల్, జంగయ్య, సత్యనారాయణ, కిరణ్, నగేష్, రాఘవేందర్, బాబు తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులు పట్టుదలతో చదవాలి : పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ నేత



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 18): విద్యార్థులు పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ నేత అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామ శివారులోని వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్‌లో సోమవారం అన్యువల్ డే నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ నేత హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. కార్పోరేట్‌లో చదివిన విద్యార్థులకే ఉద్యోగాలు, మంచి అవకాశాలు వస్తాయని గ్రామీణ ప్రాంత విద్యార్థులు నిరాశ చెందవద్దన్నారు. పట్టుదలతో చదివితే విజయం తప్పక వరిస్తుందని తెలిపారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. లక్ష్య సాధనలో విద్యార్థులు నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యార్థులు శ్రద్ధగా, క్రమశిక్షణతో చదువుకుని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. అనంతరం మండల విద్యాధికారి పురన్‌దాస్, సీఐ భూపాల్ శ్రీధర్, పాఠశాల చైర్మెన్ కోరదాల నరేష్ మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి చదువుకున్నపుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల అలవర్చుకోవాలని, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు నృత్య ప్రదర్శనాలతో ఆకట్టుకున్నారు. అన్యువల్ డే సందర్భంగా పాఠశాల విద్యార్థులు పాఠశాలపై ప్రత్యేక గీతం ఆలపించారు. అనంతరం సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ లావణ్య, డైరెక్టర్ హన్మంత్‌రావు, ప్రిన్సిపల్ డా.అర్చనరాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ వేణుకుమార్, మేనేజర్ ఆర్.నరేష్, డీన్ మౌనికవెంకట్, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## రైతు దీక్షలో తడబడిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్ర వరి 18): ఆమన గల్లు రైతు దీక్ష సభలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పక్కన పెట్టిన సీఎం కేసీఆర్ అని తడబడిన ఆయన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. మంగళవారం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆమనగల్లు పట్టణంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు. దీక్షలో మాజీ మంత్రి మాట్లాడుతూ ఫిబ్రవరి 18 చారిత్రాత్మక దినమని, 11 ఏళ్ల క్రితం కేసీఆర్ పోరాటంతోనే పార్లమెంటులో తెలంగాణ బిల్లు పెట్టిన రోజు అని, అలాంటి సుదినం రోజు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో రైతులు దీక్ష చేయడం బాధాకరమన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం 24,500 ఎకరాల భూమిని సేకరించి 34 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 90% ప్రాజెక్టు పనిని పూర్తి చేసిందని చెప్పారు. పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసే ప్రాజెక్టును సందర్శించేందుకు, 10 శాతం పనిని పూర్తి చేసేందుకు పాలమూరు బిడ్డ అయిన సీఎం రేవంత్ రెడ్డికి టైం లేదని, విదేశాలకు ఢిల్లీకి వెళ్లే టైం ఉంటుందని ఆయన విమర్శించారు. జిల్లా రైతులపై రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా వాసి అయిన సీఎంకు చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## బ్రహ్మోత్సవాలకు పూర్తి ఏర్పాట్లు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి18): శ్రీ శ్రీ శివగంగా జాతర బ్రహ్మోత్సవలు నిర్వహించు సందర్భంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయములో మండల అభివృద్ధి అధికారి అధ్యక్షతన జరిగిన సమావేశములో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశములో బ్రహ్మోత్స వాలు జరుగు సందర్భం లో వివిధ గ్రామాలనుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు.. ఈ సమావేశములో మండల అభివృద్ధి అధికారి శైలజ రెడ్డీ మండల పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డీ , ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, రామ్ ప్రసాద్ రెడ్డీ ఏఈ ప్రేమ,రాఘు,భరత్ మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన కొనగట్టు బ్రహ్మోత్సవాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 18): చేవెళ్ల కొనగట్టు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు మూడు రోజుల పాటు కన్నులపండువగా జరిగాయి. మంగళవారం ఆలయ ధర్మకర్త సున్నపు వసంతం, ప్రధాన అర్చకులు సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, భ్రమరాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. దంపతులు రుద్రాహోమంలో పాల్గొని పూజలు చేశారు. 3రోజుల కార్యక్రమంలో భాగంగా పూర్ణహుతి కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. కొనగట్టు క్షేత్రంలో ఏర్పాటు చేసిన గోశాలను బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం గోవులను గోశాలకు పంపించి గోపూజ చేశారు. 3రోజుల పాటు జరిగిన ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానంతో పాటు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.


## యువజన కాంగ్రెస్ శిక్షణ శిబిరం విజయవంతం




మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి18): మండలంలోని ఘట్టుపల్లిలో సోనియమ్మ కుటీరంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి యువజన కాంగ్రెస్ శిక్షణ శిభిరం మంగళవారం ముగియనున్న సందర్భంగా

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి యువజన కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేసిన చేశారు.ఏఐసీసీ కార్యదర్శి మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జీ చల్లా వంశీ చందర్ రెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలని అన్నారు,గత రెండు రోజులుగా శిక్షణ శిభిరంలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని క్రింద స్థాయి యువజన కాంగ్రెస్ నాయకులకు వివరించాలని తెలిపారు. అదేవిధంగా రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని, యువజన కాంగ్రెస్ నాయకులంతా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు వివరిస్తూ అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తమ తమ జిల్లాల్లో నియోజకవర్గాల్లో క్రమ శిక్షణతో మెదులుకోవాలని సూచించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా శిక్షణ శిభిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుత. ఈ కార్యక్రమంలో ఏఐసిసి మెంబర్ డాక్టర్ కోట నీలిమ , స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి,ఫిషర్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మెట్టు సాయి ముదిరాజ్ బడంగ్ పేట మున్సిపాలిటీ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళాలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18) పరమ పవిత్రంగా భావించే మహా కుంభమేళాలో పాల్గొనడం సంతోషంగా ఉందని నార్సింగి మున్సిపాలిటీ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. ఉత్తర ప్రదేశ్ లోని త్రివేణి సంగమంలో కుంభమేళాను పురస్కరించుకొని మాజీ కౌన్సిలర్ కుటుంబ సభ్యులతో కలిసి కుంభమేళాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగా యమున సరస్వతి నదుల సంఘం ప్రయాగ్రాజ్ మహా కుంభమేళాలో స్నానమాచరించి ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ.. కుంభమేళాలో పాల్గొని స్నానమాచరించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.


# క్షేత్ర స్థాయిలో కుల గణన సర్వే నిర్వహించాలి...

- ఖచ్చితమైన వివరాలను పొందుపరచాలి
- కుల గణన సర్వే ప్రత్యేక కౌంటర్ పరిశీలన
- సమీక్షా సమావేశంలో పాల్గొన్న బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మీ
- పీర్జాదిగూడ నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు



బీసీ కమిషన్ సభ్యురాలకు స్వాగతం పలుకుతున్న అధికారులు

మేడిపల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేను సమగ్ర స్థాయిలో నిర్వహించి, క్షేత్ర స్థాయిలో ఖచ్చితమైన వివరాలను పొందుపరచాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి సూచించారు.మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ కులగణన సర్వేలో పాల్గొనని వారు మరియు సర్వేపై ఆసక్తి చూపని వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించి మళ్లీ వారికి సర్వే చేయాలని సూచించారు, ఎన్యూమరేటర్లు సర్వేను సమగ్రంగా పూర్తి చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కుల గణన సర్వే ప్రత్యేక కౌంటర్ ను సందర్శించి కుల గణన విధి విధానాలను పరిశీలించారు, ఈ సర్వే ద్వారా ప్రభుత్వం నిర్దిష్ట గణాంకాలను సేకరించి, భవిష్యత్తులో అభివృద్ధి కార్యక్రమాలను రూపుదిద్దుకునే అవకాశం ఉంటుందని ఆమె వివరించారు.ఈ సమావేశంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ త్రిళేశ్వర్ రావు, మేడ్చల్ జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి ఝాన్సీ, మున్సిపల్ అధికారులు, ఎన్యూమరేటర్లు, వార్డ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




కుల గణన సర్వే ప్రత్యేక కౌంటర్‌ను పరిశీలిస్తున్న బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి

# 'నక్షా' సర్వేతో ఇళ్లు, భూ సంబంధిత వివాదాలకు చెక్

**జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్, సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధి సుధీర్ గోలి**



కొడంగల్, ఫిబ్రవరి 18 (మేజర్ న్యూస్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన నక్షా సర్వేతో ఇళ్లు, భూ సంబంధిత వివాదాలకు చెక్ పడనుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్, సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధి సుధీర్ గోలి అన్నారు. మంగళవారం కొడంగల్ పట్టణ శివారులోని తాండూర్ రోడ్డులో హెలిప్యాడ్ దగ్గర నక్షా సర్వేను కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, ఎంపీడీవో ఉషశ్రీ, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రెండు రోజుల పాటు చేపట్టే నక్షా సర్వేలో వ్యవసాయ సాగు భూముల మాదిరిగానే మున్సిపాలిటీ పరిధిలోని ఇళ్లు, ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాలకు హద్దులు, విస్తీర్ణాన్ని డిజిటల్ పద్ధతిలో రూపొందించడం జరుగుతుందని తెలిపారు.

సర్వే కోసం ఇప్పటికే కొడంగల్‌కు ప్రత్యేక హెలిక్యాప్టర్ వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ కృష్ణంరాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి రాజేందర్, మాజీ కౌన్సిలర్‌లు శంకర్‌నాయక్, మధుసూదన్‌యాదవ్, రమేశ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు మునీర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, మండల ప్రచార కార్యదర్శి సోమశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆసిఫ్‌ఖాన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, ఎస్ఎం.గౌసన్, సిరాజుద్దీన్, అశ్వాఖ్, సంతోష్, చుక్కప్ప, ఓంప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ జ్ఞాపకార్థం అనాథ ఆశ్రమానికి రూ.1,10,100 డొనేట్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18)ః వికారాబాద్ ఫిబ్రవరి 6న రోడ్డు ప్రమాదంలో శంకర్ పల్లి మండలం బుల్కపురం గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మృతి బాధాకరమని అతని స్నేహితులు అన్నారు. 2018 కానిస్టేబుల్ బ్యాచ్‌కు చెందిన శ్రీనివాస్ స్నేహితులు అతని కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవాలని అనుకున్నారు. అందులో భాగంగా స్నేహితుల నుంచి రూ.1,10,100 లను కలెక్ట్ చేశారు.ఆ డబ్బును కుటుంబ సభ్యులకు ఇవ్వాలని వెళ్లగా వారు నిరాకరించి, ఏదైనా అనాథ ఆశ్రమానికి డోనేట్ చేయాలని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు సూచించారు. దీనితో కుటుంబ సభ్యుల సమక్షంలో మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని దన్నారంలో ఉన్న యజ్ఞ ఫౌండేషన్ వివేకానంద గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉజ్వల్ రాజ్‌కు ఆ అమౌంట్ అందజేశారు. అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవాలని అనుకొని వారు మంచి మనసును చాటుకుంటే, కుటుంబ సభ్యులు అమౌంట్ ను అనాథ ఆశ్రమానికి ఇవ్వాలని సూచించి గొప్ప ఉదార స్వభావాన్ని చాటుకున్నారని పలువురు అంటున్నారు. ఈ కార్యక్రమంలో మృతి చెందిన శ్రీనివాస్ సోదరుడు బుచ్చి రాజ్,2018 కానిస్టేబుల్ బ్యాచ్ స్నేహితులు శ్రీశైలం, ప్రేమ్ సాయి, రాజ్ కుమార్,మహేష్ తదితరులు ఉన్నారు.




# సెల్ ఫోన్ దొంగతనం కేసును చేదించిన పోలీసులు

**ఇద్దరు నిందితుల అరెస్టు**

శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)ః జీనోమ్ వ్యాలీ పోలీసులు సెల్‌ఫోన్ దొంగతనం కేసును చేదించి, ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తుర్కపల్లిలోని భారత్ బయోటెక్ కంపెనీలో పనిచేసే హరికృష్ణ సోమవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా, ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు అతని ఫోన్ లాక్కొని పారిపోయారు.హరికృష్ణ ఫిర్యాదుతో సీఐ వెంకట్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో గంట వ్యవధిలోనే నిందితులను పట్టుకున్నారు. నిందితులు తుర్కపల్లి గ్రామానికి చెందిన చీర్ల ఠాగూర్ (22), చీర్ల శ్రీశైలం (24)గా గుర్తించారు. వారి వద్ద నుంచి ఓ సెల్‌ఫోన్, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించారు.ఈ కేసు పరిష్కారంలో కీలకంగా వ్యవహరించిన సీఐ వెంకట్ రెడ్డి, సిబ్బంది జంగయ్య, చందు, యాదగిరి, లక్ష్మణ్‌లను మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ రాములు అభినందించారు.




# కేసీఆర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పల్లె సంజయ్‌గౌడ్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 18): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎర్రవెల్లిలో ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ యువనాయకులు పల్లె సంజయ్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంజయ్‌గౌడ్ మాట్లాడుతూ ఉక్కు సంకల్పంతో తెలంగాణను సాధించి, పదేళ్ల పాటు పరిపాలన చేసి రాష్ట్ర ప్రయోజనాల కోసం కేసీఆర్ పాటుపడ్డారని గుర్తు చేస్తూ, మరోసారి కేసీఆర్‌ను సీఎంను చేసేందుకు ప్రజలు ఎదురు చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

'పాత పెన్షన్' అమలు కోసం పోరాటం చేద్దాం

# టీజీ సీపీఎస్‌ఈయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతికుమార్



టీజీసీపీఎస్‌ఈయూ కరపత్రాలను విడుదల చేస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతికుమార్

కొడంగల్, ఫిబ్రవరి 18 (మేజర్ న్యూస్): సీపీఎస్ రద్దుతో పాత పెన్షన్ అమలు చేసేంత వరకు పోరాటం చేద్దామని తెలంగాణ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతికుమార్ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులతో కలిసి టీజీ సీపీఎస్‌ఈయు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ అమలు కోసం ఉద్యోగులందరూ సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిరిగిరి పెట్ గ్రామస్తుల కల నెరవేర్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- దేశ రాష్ట్ర అభివృద్ధికి పల్లెలే పట్టుకొమ్మలు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



రోడ్డు వేస్తున్న దృశ్యం.

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18)ః

దేశ రాష్ట్ర అభివృద్ధికి పల్లెలే పట్టుకొమ్మలని వాటిని అభివృద్ధి చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామాలలోని ప్రజలకు, రవాణాకు సౌకర్యం, అత్యవసర సేవలకు ఉపయోగపడే విధంగా బీటి రోడ్డు నుండి సి రిగిరిపేట గ్రామం వరకు బీటీ రోడ్డు పను లను మంగళవారం కాంట్రాక్టర్ ప్రారంభించారు. అందులో భాగంగా పంచాయతీ రాజ్ డిఈఈ నాగ భూషణం ఆధ్వర్యంలో నాణ్యమైన బీటీ రోడ్డును నిర్మాణం చేపట్టారు. దీనితో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత ఎన్నో సంవత్సరాల నుండి మా గ్రామ విద్యార్థులకు నడుచుకుంటూ వెళ్లడం పోవడం చాలా ఇబ్బందికరంగా ఉండేదని వాటిని పలుమార్లు ఎమ్మెల్యేకి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి ఉన్నత అధికారులతో మాట్లాడి పిడబ్ల్యుడి రోడ్డు నుండి ఎమ్ఆర్ఆర్ గ్రాండ్ ద్వారా 39 లక్షల 80 వేల రూపాయలతో నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, గోవిందు, నరేష్, పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకునేందుకే బిఆర్ఎస్ దీక్షలు, ధర్నాలు

★కేటీఆర్ రైతుదీక్ష సభ పట్ల ఆమనగల్లులో కాంగ్రెస్ నాయకుల విమర్శలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18): కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ని అడ్డుకునేందుకే బిఆర్ఎస్ పార్టీ ధర్నాలు, దీక్షలు చేస్తూ ముఖ్యమంత్రి ని విమర్శిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మంగళవారం ఆమనగల్లులో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాజభోగాలు అనుభవించి పదవులు కోల్పోయి చిల్లర రాజకీయాలు చేస్తూ 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసుకుంటూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణ మాఫీ వడ్డీలకే సరిపోయాయన్నారు . కల్వకుర్తి ఎత్తిపోతల కాలువల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు గత ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే సీఎం రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ల సహకారంతో రూ.47 కోట్లు రైతులకు నష్టపరిహారం అందించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల(బీసీ) గణన, ఎస్సీ వర్గీకరణతో పాటు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పేదల అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతుల సంక్షే మానికి ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి దేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు వివరించారు ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల పాపం బిఆర్ఎస్ దే నన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ నాయకులు యాట నరసింహ , తెల్గమల్ల జగన్ , బిచ్య నాయక్, వసుపుల మానయ్య, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, చేగూరు వెంకటేష్,ధనంజయ ఖలీల్, అప్పం శ్రీను, శివలింగం, హలీం,ఖాదర్, కరీం, ప్రసాద్, ఖాదర్ ఖాద్రి, , అనిత విజయ్, కాలే మల్లయ్య, పాండురంగయ్య, శ్రీశైలం, గాజుల శీను, అంజద్ ఖాన్, రహీం, ఫరీద్, సురేష్ నాయక్, నాజర్, శీను, విజయ్ రాథోడ్, మెకానిక్ బాబా, శేఖర్ గౌడ్, గాజుల శీను, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువతి మృతి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై యువతి మృతి చెందిన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ ప్రాంతం అలీ నగర్ కు చెందిన ఫాతిమా బేగం(17) ఉదయం 9 గంటలకు వాషింగ్ మెషిన్ లో బట్టలు ఉతుకుతుండగా, ప్లగ్ లోని వైర్ ను కనెక్ట్ చేస్తున్నప్పుడు షాక్ సర్క్యూట్ కారణంగా, కరెంట్ షాక్ కు గురై యువతి అక్కడికక్కడే మృతి చెందింది. డయల్ 100 ద్వారా విషయం తెలుసుకున్న బాలాపూర్ పోలీసులు, ఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని ఉస్మానియా జనరల్ హాస్పిటల్, మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# లబ్దిదారులకు ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వాలి

## సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 18): గత కొన్ని సంవత్సరాలుగా సొంతిఇంటి కల నెరవేర్చేకోవడానికి ఎదురు చూస్తున్న పేదలకు ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ కోరారు. కందుకూరు మండల కేంద్రంలో 788 సర్వేనంబర్ 183 మందికి 60 గజాల చొప్పున, 107 సర్వేనంబర్‌లో 330 మందికి 75 గజాల చొప్పున సర్టిఫికెట్లు ఇచ్చి స్థలాలు చూపించలేదని,గత 13 రోజుల కింద సర్వే చేసిన ఇంటి స్థలాలు చూపించలేదని మంగళవారం ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి వినతిపత్రం అందించారు. ఇట్టి విషయం ఆర్డీవో స్పందించి సర్వేయర్‌తో మాట్లాడి త్వరగా లబ్దిదారులకు ఇండ్లువచ్చే విధంగా కృషి చేస్తానని హామి ఇచ్చినట్లు బాల్‌రాజ్ తెలిపారు. కార్యక్రమంలో గుడిసెల పోరాట సంఘం అధ్యక్షుడు రాయికంటి శేఖర్, ఎలక్ట్రికల్ యూనియన్ సీఐటీయు నాయకులు గాదె సత్తయ్య, లబ్దిదారులు రాములు, యాదయ్య, జంగయ్య, సుక్కుబాయి,యాదమ్మ ,కవిత, అరుణ, రాములు గంగమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు నాగలి బహుకరించిన బీఆర్ఎస్ నాయకులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి18): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అమన్‌గల్ రైతు మహాధర్న కార్యక్రమానికి వెళుతున్న సందర్భంగా మంగళవారం మహేశ్వరం గేట్ వద్ద తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లుర్పించారు. ఈసందర్భంగా తుక్కుగూడ మున్సిపల్ యూత్ అధ్యక్షుడు సామేల్ రాజు, సప్పిడిరాజు ముదిరాజ్ ,రవినాయక్ బీఆర్ఎస్ నాయకలు కేటిఆర్‌కు నాగలి బహుకరించారు.

## అర్చకులు రంగరాజన్‌పై దాడి చేసిన దుండగుడు వీర రాఘవరెడ్డిని విచారిస్తున్న పోలీసులు



మొయినాబాద్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 18)గత వారం రోజుల క్రితం తెలంగాణ తిరుపతి గా పిలవబడుతున్న చిలుకూరు బాలాజీ టెంపుల్ అర్చకులు సిఎస్ రంగరాజన్ పై రామరాజ్య స్థాపన పేరుతో దాడి చేసిన వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ విధించిన విషయం తెలిసిందే అయితే రామరాజ్యం స్థాపిస్తానని అర్చకుడి పై దాడి చేసిన ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డిని విచారించేందుకు మొయినాబాద్ పోలీసులు వీర రాఘవరెడ్డిని మూడు రోజులు కష్టడికి కోరుతూ సోమవారం రాజేంద్రనగర్ ఉప్పర్పల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు పోలీసుల కస్టడికి అనుమతిస్తూ కోర్టు కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది దాంతో పోలీసులు మంగళవారం వీర రాఘవరెడ్డిని పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి దాడికి సంబంధించి అన్ని కోణాల్లో విచారిస్తున్నారు.

# ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డ యువకుడి అరెస్ట్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18): కడ్తాల్ మండలం పల్లెచెల్కతాండకు చెందిన జర్పుల మంగమ్మ, బిచ్య దంపతుల ఇంట్లో ఈ నెల 3న దొంగతనానికి పాల్పడి లక్షా 10వేల రూపాయలను దొంగిలించిన అదే తాండకు చెందిన జరుపుల కుమార్ అనే యువకుడిని మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు పల్లెచెల్కతాండకు చెందిన మంగమ్మ, బీచ్య దంపతులు తమ కుటుంబపనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్ళి ఈనెల4న తిరిగి వచ్చి చూడగా ఇంట్లోని బీరువాలో దాచివుంచిన ఒక లక్షి 10వేల రూపాయల నగదు దొంగిలించబడ్డట్లు గుర్తించి కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేయగా నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం కడ్తాల్ ఎస్.ఐ వరప్రసాద్, సిబ్బంది కలిసి అదే తాండాకు చెందిన జర్పుల కుమార్ అనే యువకుడిని అధుపులోకి తీసుకొని విచారించగా మంగమ్మ, బీచ్య ఇంట్లోని బీరువాలో ఉన్న డబ్బులు దొంగలించినట్లు ఒప్పుకున్నాడని, దొంగిలించిన డబ్బులో 10 వేలు అవసరాలకు వాడుకొని మిగతా లక్ష రూపాయలు చూపించినట్లు సి.ఐ వెల్లడించారు. దురాలవాట్లకు అలవాటుపడి సులభంగా డబ్బులు సంపాదించాలని దొంగతనం చేశానని నిందితుడైన కుమార్ ఒప్పుకున్నాడని, అతడి నుంచి లక్ష రూపాయలు రికవరీ చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం ఆమనగల్లు కోర్టుకు తరలించినట్లు సి.ఐ శివప్రసాద్ తెలిపారు.

## వట్టినాగులపల్లిలో విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపిన బిఆర్ఎస్ నాయకులు బ్యాగరి విష్ణువర్ధన్



గండిపేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ లో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ నాయకులు బ్యాగరి విష్ణువర్ధన్ అన్నారు. మంగళవారం రెండో వార్డు వట్టినాగులపల్లిలో నెలకొన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సమస్యకు ఆయన పరిష్కారాన్ని చూపారు. ఈ మేరకు విద్యుత్ ఏయిని కలిసి సమస్యను వివరించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డ తమ దృష్టికి తేవాలని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వివరించారు. విద్యుత్ అధికారుల సహకారంతో కేబుల్ వైర్ ఫీజులు కేబుల్ బోర్డులను నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇకపై సమస్యకు పరిష్కారం దొరికిందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బక్కని సాయికుమార్, బ్యాగరీ విక్రం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మధ్యలో చెట్టును తొలగించాలని డిమాండ్ చేసిన ఓమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నవీన్ ముదిరాజ్



గండిపేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ వార్డు ఓంనగర్ కాలనీలో యశోద ఫంక్షన్ హాల్ సమీపంలో రోడ్డు మధ్యలో చెట్టు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఓంనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నవీన్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు ఫిర్యాదులు చేసిన అధికారులు ఎవరూ స్పందించడం లేదని ఆయన అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఓంనగర్ కాలనీలో యశోద ఫంక్షన్ హాల్ సమీపంలో రోడ్డు మధ్యలో చెట్టు ఉందని దీని కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, గతంలో కార్పొరేషన్ కమిషనర్ కు, స్థానిక కార్పొరేటర్ కు ఫిర్యాదులు చేశామని గుర్తు చేశారు. దీంతోపాటు డీఈకి సైతం వినతిపత్రాన్ని అందించామని అన్నారు. అయినా అధికారులు ఎవరూ స్పందించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్య పరిష్కారం చేయకపోతే నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంటుందని ఆయన వివరించారు.

## మాజీ కౌన్సిలర్ ఉషారాణి సన్మానించిన ఆశా వర్కర్లు



గండిపేట్ ,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18) మాజీ కౌన్సిలర్ ఉషారాణి సేవలు మరువలేనివని ఆశా వర్కర్లు అన్నారు. మంగళవారంనార్సింగి మున్సిపాలిటీ హెల్త్ డిపార్ట్మెంట్ ఆశ వర్కర్స్ ఉషారాణిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ ఉషారాణి మహిళలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ వారు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడారని గుర్తు చేశారు. ఆమెను ప్రజలు ఎల్లప్పుడు గుర్తుపెట్టుకుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ లత ,శంకరమ్మ, అరుణ ,సుజాత ,జ్యోతి, కవిత పాల్గొన్నారు.

# శ్రీవిష్ణు శివాలయ అభివృద్ధికి పాటుపడుతున్న వజ్రేష్ యాదవ్

● గజమాలతో వజ్రేష్ యాదవ్‌ను సన్మానించిన గ్రామస్తులు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)ః ఉద్దెమర్రి శ్రీవిష్ణు శివాలయ అభివృద్ధికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని, దీనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఉద్దమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి నిధుల కేటాయింపులో వజ్రేష్ యాదవ్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.మంగళ వారం బోడుప్పల్‌లోని వజ్రేష్ యాదవ్ నివాసానికి వెళ్లిన గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూడుచింతలపల్లి మండలం ఉద్దమర్రిలో అక్కన్న మాదన్నల కాలానికి చెందిన పురాతన శ్రీవిష్ణు శివాలయం అభివృద్ధికి నోచుకోవడం లేదని వజ్రేష్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.వెంటనే ఆలయాన్ని సందర్శించిన వజ్రేష్ యాదవ్, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలతో చర్చించి రూ. 50 లక్షలు మంజూరు చేయించారని, టెండర్లు కూడా జారీ చేయించారని తెలిపారు.ఈ కృషికి కృతజ్ఞతగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ


గజమాలతో తోటకూర వజ్రేశ్ యాదవ్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

పెద్దలు వజ్రేష్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలనర్సింహా, సీనియర్ నాయకులు విష్ణు గౌడ్, వెంకటగిరి ప్రసాద్, నల్ల ప్రభాకర రెడ్డి, పెద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, శ్రవణ్ కుమార్, లక్ష్మణ్, గోపిరెడ్డి, నర్సింలు, భవానందం, సాయికుమార్, బ్రహ్మం, శ్రీనాథ్, ఆలయ కమిటీ సభ్యులు బూడిద రవీందర్ గౌడ్, సామల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

● స్థానిక ఎమ్మెల్యే చొరవతో శరవేగంగా సాగుతున్న పనులు ● మండల కేంద్రంలోని రోడ్డు విస్తరణ, గత ప్రభుత్వంలో జాప్యం, కాంగ్రెస్ ప్రభుత్వంలో వేగవంతం ● డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు భరత్ కుమార్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)ః
కుల్కచర్ల మండల కేంద్రంలో దశాబ్దం కాలంగా పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్డు పనులు స్థానిక ఎమ్మెల్యే చొరవతో శరవేగంగా కొనసాగుతున్నాయని, ఇకనుండి మండల కేంద్రంలో దశలవారీగా అభివృద్ధి పరుగులు తీస్తుందని, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి, పరిగి నియోజకవర్గం బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, లు పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలో మంగళవారం రోజు చిన్న గేటు దగ్గర కొనసాగుతున్న సిసి రోడ్డు పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి, వెటర్నరీ హాస్పిటల్ వరకు, దశాబ్దం కాలంగా


రోడ్డు పనులు పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిర్లక్ష్యానికి గురైన సిసి రోడ్డు అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రజా పాలనలో శరవేగంగా ముందుకు సాగుతున్నా యన్నారు. దశల వారిగా మండల కేంద్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపిటిసి చెలిమిళ్ళ ఆనందం, డైరెక్టర్, నాగని ఎల్లయ్య, కొమ్ము శ్రీనివాస్, కాకి నరహరి, దొమ్మ బాబు, తుప్పలి బాలకృష్ణ, మేకుల భీమయ్య, దొమ్మ వెంకట్, కొదురుటి భాను, దొమ్మ రమేష్, మురళి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వారసత్వంగా వస్తున్న మా భూములను మాకు కేటాయించాలి

● తాహసిల్దార్ కార్యాలయంలో బాధిత రైతుల వినతి


వినతి పత్రం అందిస్తున్న బాధిత రైతులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)ః వారసత్వంగా వస్తున్న మా భూములను మాకు కేటాయించాలని మండల కేంద్రానికి చెందిన కొందరు రైతులు మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ... మండల కేంద్రంలోని 699 సర్వే నంబర్ 4 ఎకరాలలో వంద సంవత్సరాల నుండి కాస్త లో ఉండి భూమి చూస్తూ ఉన్నాం. కాగా దీనిని బంజారా భవన్ కోసం కేటాయించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇది సరైన కాదని ఏళ్ల తరబడి ఆ భూమిపై ఆధారపడి బతుకుతున్నామని దానికి చెందిన ఎస్సీ కుటుంబ సభ్యులు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ క్రమంలో ఈ భూమిని వేరే వాళ్లకు అధికారులు కేటాయించడం బాధాకరమని అన్నారు. ఇకనైనా స్పందించి భూమి కేటాయింపు నిలిపివేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు శివని చుక్కయ్య, జె.వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాములు, శివని భీమయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శివని వెంకటయ్య, శివని నర్సింలు, కోస్గి మొగులయ్య, కోస్గి బాలు, శివని చిన్న భీమయ్య, శివని సత్తయ్య, శివని లక్ష్మయ్య, పోతగాళ్ల వెంకటయ్య, శివని శ్రీనివాస్, శివాని చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# హేమంత్ కాలుకు భారీ గాయం

● 12 కుట్లు వేసిన వైద్యులు ● నూతన్ కల్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఘటన ● విద్యార్థులపై ఓ కన్నేసి ఉంచాలని కోరుతున్న తల్లిదండ్రులు

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18) :ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తున్నారనే సదుద్దేశంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఒకింత ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించడానికి పంపిస్తుంటే


హేమంత్ కాలికి గాయమైన దృశ్యం



విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, క్రీడలు నేర్పించాల్సిన బాధ్యత సదరు పాఠశాల ఉపాధ్యాయులకు ఉంటుంది. విద్యార్థులు ఏం చేస్తున్నారు...? ఎలా చదువుతున్నారు...? మధ్యాహ్న సమయంలో క్రీడలు ఆడుతున్నారా ఆడే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన ఉపాధ్యాయులు పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంతకు ఉదాహరణ మేడ్చల్ మండలంలోని నూతనకల్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి విద్యనభ్యసిస్తున్న మైసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన హేమంత్ తన తోటి స్నేహితులతో మధ్యాహ్నం లంచ్ బ్రేక్ లో చైన్ ఆట ఆడుతుండగా వంటగది వద్ద ఇనుప వస్తువుకు కాలు తగిలి మోకాలికి తీవ్ర గాయమైంది. ప్రథమ చికిత్స చేయాల్సిన ఉపాధ్యాయులు తూతూ మంత్రంగా చేసి విద్యార్థి తండ్రికి ఫోన్లో సమాచారం అందించారు. వెంటనే పాఠశాలకు విద్యార్థి హేమంత్ తండ్రి మహేందర్ చారి అతని స్నేహితుడు రాకేష్‌లు చేరుకుని మెరుగైన చికిత్స కోసం మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించగా విద్యార్థి మోకాలికి 12 కుట్లు వేసినట్లు తండ్రి మహేందర్ చారి తెలిపారు. విద్యార్థి హేమంత్‌కు బెడ్ రెస్ట్ తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు తెలిపారు.


## ఘనంగా షేక్ సాహబ్ పహడి దర్గా ఉర్సు గంధోత్సవం


గంధోత్సవంలో పాల్గొన్న మైనారిటీ నాయకులు

కొడంగల్, ఫిబ్రవరి 18 (మేజర్‌న్యూస్): కొడంగల్ పట్టణ శివారులోని షేక్ సాహబ్ పహడి దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గంధోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మహబూబ్ సుభానీ దర్గాలో షేక్ షఫీ అహ్మద్ బిన్ జాబేర్ ఘాజీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి దర్గాకు గంధోత్సవంతో బయలుదేరి వెళ్లారు. ఉర్సు ఉత్సవాలు రెండు రోజుల పాటు కొనసాగుతాయని మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సయ్యద్ ఖైరత్ అలీ ఖాద్రి, ఆసిఫ్‌ఖాన్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండే శ్రీశైలం బ్రహ్మోత్సవాల్లో పెద్ద ఎత్తున అన్నా దానం ఏర్పాట్లు

● 4 రోజుల పాటు అన్నాదానం
● దాత శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు


శంకర్ యాదవ్

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 18)ః తాండూరు కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, మరియు శ్రీ సాయిపుత్ర హోమ్స్ అండ్ డెవలపర్స్ అధినేత ఐన శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో నేడు బుధవారం నుండి శ్రీశైలంలొ పెద్ద ఎత్తున అన్నా దాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్య క్రమాన్ని నాలుగు రోజుల పాటు చేపట్టానున్నారు. నేటి నుండి ఈ నెల 22వ తేదీ వరకు నిర్వహించనున్నారు. బ్రహ్మో త్స వా ల్లో భాగంగా ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సరి కూడా పెద్ద ఎత్తున అన్నా దానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ అన్నదానం కార్యక్రమంను ప్రతి ఏటా శంకర్ యాదవ్ చేపడుతుంటారు. శంకర్ యాదవ్ మిత్రబృందం ఈ కార్యక్రమంలొ పాల్గొని ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్నీ విధాలుగా ముందుకు సాగుతారు కొన్నేళ్ల నుండి అన్న దానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శంకర్ యాదవ్ పేర్కొన్నారు. స్వామి వారి చెంతకు వచ్చే భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు మున్ముందు కూడా ఈ కార్యక్రమం ను సాగిస్తా అని శంకర్ యాదవ్ చెప్పారు.

## శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్లిన శివ స్వాములు



పాదయాత్రగా బయలుదేరి వెళుతున్న శివ స్వాములు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18)ః కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పయిపల్లి గ్రామం నుండి శివ స్వములు మంగళవారం పాదయాత్రగా శ్రీశైలంకు బయలుదేరి వెళ్లారు. స్థానిక హనుమాన్ దేవాలయంలో ఇరుముడులు కట్టుకొని శివ నామ స్మరిస్తూ బయలుదేరారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంబడి వెళ్లి పంపించారు. శివ స్వాముల తోపాటు గ్రామస్తులు కూడా శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్లారు.

# కేసులు పెండింగ్‌లో పెట్టరాదు....

## జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): పోలీస్ స్టేషన్ లలో ఎలాంటి కేసులో పెండింగ్‌లో పెట్టకూడదని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి సూచించారు. మంగళవారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి నారాయణ రెడ్డి మొదటగా జిల్లా నందు నమోదు అయిన కేసుల యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎలాంటి ఫైల్ లు పెండింగ్ లో పెట్టకూడదని, ఎప్పటికప్పుడే అప్డేట్ చేసుకోవాలని అదేవిధంగా ఆన్లైన్ నందు కూడా ఎలాంటి ఫైల్స్ పెండింగ్‌లో పెట్టకూడదని తెలిపారు.ప్రతి యొక్క పోలీస్ అధికారి ఫంక్షనల్ వర్టికల్‌ల పైన ప్రత్యేక దృష్టి కేటాయించాలని పేర్కొన్నారు.యూఐ కేసులు, ఎన్ బి డబ్ల్యూ ఎస్, పాత పెండింగ్ కేసులు, ఫోక్సో కేసులు, ఎస్సీ ,ఎస్టీ కేసులు మరియు ఎన్ డి పి ఎస్ ఆక్ట్ కేసుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. కోర్ట్ డ్యూటి ఆఫీసర్స్ తో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంలో ఉండి కేసులలో కన్విక్షన్ శాతాన్ని పెంచాలని ఆయన అన్నారు.పోలీస్ అధికారులు ప్రతి శనివారం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశాలను తప్పని సరిగా ఏర్పాటు చేసుకొని అందరూ పోలీస్ సిబ్బందితో పోలీస్ అధికారులు మాట్లాడాలని అన్నారు.పోలీస్ అధికారులందరు రోడ్డు ఆక్సిడెంట్ లు, ఆత్మహత్యలు జరుగుటకు కారణాలు తెలుసుకొని వాటిని తగ్గించాలని తెలిపారు.ప్రజలలో సిసిటివిల పైన అవగాహన కల్పించాలని,పోలీస్ అధికారులు ప్రజలతో మమేకం అయి పని చేయాలని, డైల్ 100 కాల్స్ పైన నిర్లక్ష్యం చేయవద్దు అని,చోరీ కేసులపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని, దొంగతనాలపైన ప్రజలలో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పి టివి హనుమంత్ రావు, తాండూర్, పరిగి , వికారాబాద్ డీఎస్పీ లు బాలకృష్ణారెడ్డి, శ్రీనివాస్, మాస్ రెడ్డి,డిసిఆర్‌బి డిఎస్‌పి, ఏఆర్ డిఎస్‌పి, జిల్లా ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మైసిగండి మైసమ్మను దర్శించుకున్న మాజీ మంత్రి కేటీఆర్



అమ్మవారి పూజల్లో మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యేలు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని మంగళవారం మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ సందర్శించారు. ఈ మేరకు హైద్రాబాద్ నుండి ఆమనగల్లులో నిర్వహించిన రైతుదీక్షా సభకు వెళ్తున్న ఆయన మార్గమధ్యంలోని మైసిగండిలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, జడ్చర్ల, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, గువ్వల బాల్‌రాజ్, మిషన్‌భగీరధ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, కర్కల్‌పహాడ్ మాజీ ఎంపిటిసి సభ్యులు పాత్లావత్ లచ్చిరాంనాయక్ తదితర నాయకులతో కలిసి ఆలయానికి చేరుకున్న కేటీఆర్‌కు ఆలయ ఫౌండర్‌ట్రస్ట్ రామావత్ లక్ష్మిశిరోళి, కార్యనిర్వాహణాధికారిణి ఆర్. స్నేహలతలు ఘనంగా స్వాగతం పలికిన అనంతరం గర్భగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ , వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



మాజీ మంత్రికి స్వాగతం పలుకుతున్న ఆలయ ఫౌండర్‌ట్రస్ట్, ఈఓలు

# ఎమ్మెల్యే సొంత నిధులు రూ. 10లక్షలతో సిసి రోడ్డు పనులు

- స్థానిక నాయకులతో కలిసి సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డి



సిసిరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న
మండల కాంగ్రెస్ అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి

కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 18):
కొత్తూరు మండలం కొడిచెర్ల గ్రామంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సొంత నిధులు 10లక్షల రూపాయలతో చేపట్టే సిసి రోడ్డునిర్మాణ పనులను మంగళవారం కొత్తూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థుల ఇబ్బందులను గుర్తించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోడిచెర్ల గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి 10లక్షల సొంత నిధులు కేటాయించినట్లు తెలిపారు. సిసిరోడ్డు నిర్మాణపనులలో నాణ్యతప్రమాణాలు పాటించేలా పర్యవేక్షించాలని స్థానిక నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, బాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు సిద్దాపూర్ శేఖర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య, గ్రామకార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు, నాయకులు నవీన్, క్రిష్ణ, శ్రీధర్, శ్రీకాంత్, సాయి రెడ్డి, మహిపాల్ రెడ్డి, సంతోష్ కుమార్, గ్రామస్థులు తదతరులు పాల్గొన్నారు.

# నాబార్డ్ ద్వారా పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కరదీపిక ఆవిష్కరణ




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): నాబార్డ్ ప్రతిజిల్లాకు ప్రతి సంవత్సరం పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (పిఎల్‌పి)ని సిద్ధం చేస్తుంది. ప్రాధాన్యతా విభాగంలో జిల్లాలో అందుబాటులో ఉన్న భౌతిక మరియు ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేస్తుంది. దీన్ని ఆధారంగా చేసుకుని, జిల్లాలోని లీడ్ బ్యాంక్ జిల్లాలోని వివిధ బ్యాంకుల ద్వారా అమలు చేయడానికి వార్షిక జిల్లా క్రెడిట్ ప్లాన్ (ఏసిపి)ని సిద్ధం చేస్తుంది. దీని ప్రకారం వికారాబాద్ కు సంబంధించిన 2025-26 పిఎల్‌పిని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. పంట ఉత్పత్తి, నిర్వహణ మరియు మార్కెటింగ్ కోసం రూ. 3872.65 కోట్లు, వ్యవసాయం అనుబంధ కార్యకలాపాల కోసం టర్మ్ లోన్ రూ. 1279.10 కోట్లు, వ్యవసాయం మౌలిక సదుపాయాలు కోసం రూ. 150.02 కోట్లు, అనుబంధ కార్యకలాపాలు కోసం రూ. 331.28 కోట్లు రియు సూక్ష్మ చిన్న మరియు మధ్యతరహా సంస్థలు కోసం రూ. 608.48 కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగ రుణాలు రంగాలు విద్య హౌసింగ్ సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రెన్యూవబుల్ ఎనర్జీ మొదలైనవి కోసం రూ. 1190.97 కోట్లు సహా జిల్లా మొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ. 7432.51 కోట్లుగా నాబార్డ్ ఆర్థిక అంచనా వేసింది.అదనపు కలెక్టర్‌తో పాటు అకిల్ పున్నా, డిడిఎం నాబార్డ్,యాదగిరి ఎల్డీమ్, ప్రభుత్వ శాఖలు, బ్యాంకర్లు పాల్గొన్నారు.జిల్లాలో అన్ని బ్యాంకులు చురుకుగా రుణాలిచ్చి 100% లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పిడిడిఆర్‌డి ఎ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఫిషరీష్ శాఖ వెంకయ్య, నాబార్డ్ డిడిఎమ్ అఖిల్ పున్న పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా జెబా రహమాన్....



మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): రాజేంద్రనగ ర్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ మహిళా అధ్యక్షురాలిగా జెబా రెహమాన్ ఎన్నిక కావడంతో నియోజకవర్గ ఇంచార్జి మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్‌లో ఫుత్‌పాత్‌పై ఆక్రమణలను తొలగించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 18): ఘట్‌కేసర్‌లోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద, అంబేద్కర్ విగ్రహం నుండి ప్రభుత్వ ఆస్పత్రి వరకు రోడ్లుకు ఇరువైపుల ఫుట్‌పాత్‌లను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు, ఆటోపార్కింగ్‌లను తొలగించాలని మేడ్చల్ కలెక్టర్‌ను స్థానికుడు లంబ దీపక్ యాదవ్ కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఆక్రమణలతో ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# రావి ఆకుపై ఛత్రపతి శివాజి






సున్నప్పు అశోక్

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 18): మరాఠ స్వరాజ్ స్థాపకుడు భరతమాత వీరపుత్రుడు, పౌరుషానికి ప్రేరణ,సాహసానికి స్ఫూర్తి నేటి పాలకులకు యువతకు మార్గదర్శకుడు, యుద్ధ విజయుడు హిందూ హృదయ సామ్రాట్ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ మహనీయుడి 395 వ జయంతిని సందర్బంగాలో దౌల్తాబాద్ మండలం యాంకి గ్రామానికి చెందిన చిత్రకారుడు సున్నపు అశోక్ రావి పత్రం పై శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ముఖచిత్రాన్ని రూపొందించాడు. తన చిత్రకళ తో ఘన నివాళి అర్పిస్తూ మరాఠయోధుడి పై తన అభిమానాన్ని ప్రత్యేకంగా చాటాడు.

# చిత్తారమ్మ చెరువులో గల్లంతైన పాలసంతల బాలు మృతదేహం లభ్యం



శామీర్ పేట, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 18): శామీర్ పేట మండలం పొన్నాల్ గ్రామంలోని చిత్తారమ్మ చెరువులో గల్లంతైన పాలసంతల బాలు మృతదేహం మంగళవారం లభ్యమైంది. చిత్తారమ్మ చెరువులో యువకులు గల్లంతైన విషయం తెలిసిందే. ఆదివారం గల్లంతైన వారిలో బాలు మృతదేహాన్ని మంగళవారం ఉదయం గుర్తించిన పోలీసులు, పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.